నాటిక:

# వనమహోత్సవం

## వర్తమానకాలంలో ఓ చోట

• • •

దండోరా : . . .

ఓహొహ్హా హ్హొ . . . ఓహొహ్హా హొ . . . ఇందుమూలంగా పెద్దలకి, పిన్నలకి, ఆడోరికి, మగోరికి, ఊళ్ళోని ఎల్లోరికి సెప్ప బొయ్యే దేమంటే . . .

"రేపు మద్దేల మనూరికి మంత్రోరు వస్తారంట. . .వచ్చి, (అదేందబ్బా తస్సదియ్య దాని సిగ తరగ నోరుతిరగదేమశ... ఆ ఆ. .) వనోచ్చం సేస్తారంట. . .అవి కలకటేరు దొరవారు తాఖీదు పంపారంట అందుకని ఊళ్ళోని సకలమైనవోరూ రేపు మద్దాల ఈ యేలకి ఊరి బయట శ్మశానానికి తూర్పు దిక్కున రావల్లె డొంకతిరుగుడు కాడికి రావాలని కరణమయ్యగోరు దండోరా వేయమన్నారహో.

[ఊరిబయట శ్మశానానికి తూర్పు దిక్కున రావల్లె డొంకతిరుగుడు వద్ద—]

*ఓ ప్రక్కనుండి సుబ్బయ్య వీరయ్యలు, మరో ప్రక్కనుండి గంగయ్య ప్రవేశం.*

వీరయ్య : ఏంది మావో, ఎందాక ?

గంగయ్య : పొలం సూసొద్దామని.

సుబ్బయ్య : ఏంటో దండోరా వేస్తున్నట్టుంది ?

గం : మంత్రిగోరు వస్తున్నారంటలే.

వీ : మొన్నేగా వచ్చిపోయింది.

గం : అదేదో ఉచ్చవం అంటలే.

సు : బొన్లే, మంత్రిగారు తల్సుకుంటే ఉత్సవాలకేం, నిత్యమూ జరుగుతుంటాయ్. ఇంతకూ ఏం ఉత్సవమో ?

గం : అదేందో నే సరిగా ఇనే డిస్తేనా ! అదో, కరణమయ్య, మున్సోబు వస్తున్నారు. అళ్ళనే అడిగితే పోలా.

*[ప్రవేశం : కరణం, మున్సబు, షావుకారు రంగయ్య, ఇద్దరు రైతులు...]*

వీరయ్య : ఏందయ్యో పంతులూ, ఏంది విశేషం ?

కరణం : వాపాడ, పచ్చిబడ్డలూ, ఏమొచ్చినా ముందుకురకాల్సింది నేనేగా ?

మున్సోబు : అయితే చిక్కేముంది ; నీతో బాటు మేమూ రావాలంటావుగా ?

షావుకారు : పంతులిషయం తెలిందేముంది; తనతోబాటే అందరూ అని ఆయన ఉద్దేశం.

సుబ్బయ్య : తెలివంటే నీదేనయ్యా శెట్టీ, ముందుగానే పంతులు కళ్ళకు బందాలు వేశావ్.

షావుకారు : అయ్యా, నేను నీశానో లేదో ఆపైన విషయంగానీ, పంతులయ్యమాత్రం నాచేత చందా ఏయించాడు ?

వీరయ్య : చందా ఏందయ్యా పంతులూ ?

కరణం : మరేంలేదు వీరయ్యా, రేపు వనో

'తెనాలిరామ'

త్సవం కదా.

గం : మొన్నేగా పట్టుకెళ్ళారు దేనికో అంటూ చందా; అయినా తెలీ కడుగుతున్నా, మరేమనుకోకు; వనోచ్చం అంటే ఏదైనా సమారాధనా ?

కరణం : సమారాధనా కాదు, నా సమాధీ కాదు, నీవేం భయపడకు, చందా ఇవ్వక్కర్లేదులే.

వీరయ్య : మరైతే ఏందీ ?

కరణం : చెట్లు నాటుతారు.

వీరయ్య : వీళ్లకు పనేంలేదేంటి; చెట్లు నాటటం, పుట్టలు తవ్వటం—ఇదేనా వీళ్ళు చేసేది; అయినా తెలీకడుగుతా, అన్ని చెట్లుంటే మళ్లీ నాటటమేంటయ్యా ?

మున్సోబు : ఆ విషయం మనకంటే వాళ్లకే బాగా తెలుసులేవయ్యా.

గంగయ్య : తెలుసే అనుకో; అయినా ఎదవ చెట్లు నాటటంకోసం అక్కడ్నుంచి ఇక్కడకు లగెత్తుకు రావాలా మంత్రిగోరు; అదేదో మనకే పురమాయిస్తే పోలా; ఒక్క ఉదుటున ఒకవెయ్యి నాటిపారేయమూ ?

షావుకారు : చేసేది కూస్తఘనంగా చేసేయ్ అన్నారుగా మరి; మొన్న కరణమయ్య మనుమడికి బారసాల చేస్తే ఊరూ వాడా అంతా రాలా ?

కరణం : సరేగాని వీరయ్యా, రేప్రొద్దుట ఓ అద్దెడు పాలు పంపటంమాత్రం మరువకు—పెద్దోళ్లందరూ వస్తున్నారుగా! వాళ్లందరికీ కాఫీ గట్రా.

వీరయ్య : అవునవును; కనీసం కాఫీనీళ్లయినా ఇయ్యకపోతే ఎలా ? అయినా నీకు నేనే దొరికానేందయ్యా, పక్కన అంత పెద్ద షావుకారును పెట్టుకొని.

షావుకారు : హ్హేహ్హే; పంతులు నన్ను మాత్రం ఇడిచాడనుకున్నా; ఒక్కొగా తగిలించాడు ఓ ఈశెడు చక్కెర టాక్సు; ఏ టాక్సు తప్పినా, కరణమయ్య టాక్సు తప్పుతుందా ? మరి, కోప్పడకుగాని పంతులూ, అద్దెడు పాలకు ఈశెడు చక్కెరెందుకయ్యా ? ఇలాగేగా కరువులు కాటకాలు వచ్చేది.

కరణం: పిసినారితనం పోనిచ్చావుగాదు శెట్టీ! అంతా నీలాగే పాలూ పంచదారా లేకుండా కాఫీ తాగుతారనుకున్నా ?

షావుకారు : పోనీలేగాని (రహస్యంగా) మరి మన సంగతి మంత్రిగారి సెవి వెయ్యటం మరిచేవ్ ?

కరణం : (నవ్వి) అదంతా నా కొదులు; ఈ చోటు బాగుంది కదూ ! ఇక్కడే నాటిద్దాం.

సుబ్బయ్య: ఇక్కడెందుకూ; ఊరిబయట? ఊళ్లోనే నాటిస్తే సరిపోద్దిగా.

షావుకారు : ఏమోలే; ఇదీ ఓ రోజా ఓ ఊరవ గూడదాంట.

కరణం : వీరయ్యా, నీవలా ఊళ్లోకి వెళ్తున్నావుగా; బడిమీదగా వెళ్ళి, రేపు పిల్లల్నందర్నీ ఇక్కడకు తీసుకురమ్మని మేస్టర్‌కు చెప్పు—

వీరయ్య : అలాగే.

కరణం : సుబ్బయ్యా, నీ వంతు తవ్వెడ నెయ్యి; సాయంత్రం మా ఇంటికి పంపు; వాళ్లందరికీ భోజనం వసతి చూడాలిగా ?

సుబ్బయ్య : తవ్వెడు నెయ్యే ?

షావుకారు : ఆయనేం తాగడులేవయ్యా! మన పంతులు ఏది చేసినా ఘనంగా చేయాలంటాడు.

గంగన్న : తనది కాకపోతే ?

వీరయ్య : ఆ సావ్యం ఇక్కడ చెల్లదులేరా, పదండి పోదాం, పొద్దెక్కింది.

కరణం : సుబ్బయ్యా, రేప్రొద్దుట మీ జీతగాడ్ని ఇక్కడికి పంపించు, చిమ్మి నీళ్లు చల్లుతాడు.

సుబ్బయ్య : సరే.

(ఎవరి దోవన వాళ్ళు వెళ్లారు.)

• • •

[మరురోజు ఆదే ప్రదేశంలో. నేలంతా చదును చేసివుంది. అక్కడక్కడ అరటిస్తంభాలు పాతారు.

సుబ్బయ్య జీతగాడు నీళ్లు చల్లుతున్నాడు.)

[ప్రవేశం: కరణం.]

కరణం : ఏరా, ఎక్కడ వీళ్లు ?

జీత : ఎవరు స్వామీ వాళ్లు ?

కరణం : ఓరి వెధవ. . మనవాళ్లేరా. .., అంత పెద్ద మంత్రిగారొస్తుంటే వీళ్లకు చీమకుట్టినట్టయినా లేదు.

జీత : వస్తారులే సామీ, వన్ను తెముల్చుకొని రావాలా. అయినా అదిగాదుగాని సామీ, వచ్చేది యెప్పుడూ వచ్చే ఆయనే కదండీ. ఏమైనా కొత్తోడా పాడా ! పైగా మన ఊరు పక్కనేగా వాళ్లూరు. . .

కరణం : ఒరేయ్ ఒరేయ్, కొంచెం నోరు అదుపులో పెట్టుకోరా. . .

జీత : తప్పేమన్నాను సామీ. . .ఉన్నమాట...

కరణం : అంటే బంధువిరోధం అన్నారు... పో పో, వెళ్లి అందర్నీ పిల్చుకురా. . .

జీత : సిత్తం, సిత్తం—(వెళ్లిపోయాడు)

(ప్రవేశం: ఇద్దరు పోలీసులు)

పోలీస్ 1 : ఏమండోయ్ కరణంగారూ, ఇదేంటి ఒక్కళ్లే వున్నారు ?

కరణం : పాపాలకన్నిటికీ భైరవుడ్ని నేనేగా, ఎవరొచ్చినా రాకపోయినా ముందు నేను తయారు గావాలాయె ! ఇంతకూ వాళ్లెప్పుడు వచ్చేది ?

పోలీస్ 2 : వస్తారు, వస్తారు, దారిలో యెన్ని పనులుంటాయ్, ఎంతమందితో మాట్లాడాలి ! అన్నీ అయిన వెనుక తాపీగా ఇక్కడకు వస్తారు.

పోలీస్ 2 : వాళ్ల గొడవలోపడి మమ్మల్ని మరిచేరు ! పొద్దుటెప్పుడో తాగిన కాఫీ. . .

(ప్రవేశం సబ్ ఇన్స్పెక్టర్. పోలీసులిద్దరూ సెల్యూట్ కొట్టి, అటెన్షన్‌లో నిలబడుతారు.)

స. ఇ : ఏమండోయ్ కరణంగారూ, ఏరి అంతా ? వాళ్లొచ్చేస్తున్నారు. . .

కరణం : ఆ, అదిగదిగో వీళ్లూ వస్తున్నారు, పెళ్లినడక నడుస్తూ. . .

[ప్రవేశం; వీరయ్య, సుబ్బయ్య, గంగయ్య, షావుకారు, కొందరు రైతులు; ఇద్దరు యువకులు.]

కరణం : ఏం సుబ్బయ్యా, ఇప్పుడా మీరు రావటం ?

సుబ్బయ్య : ఇప్పుడుమాత్రం మించిందేముంది ? అసలువాళ్ళు రాందే !

యువకుడు 1 : (వెటకారంగా) వాళ్లెపుడొస్తేయేం, మనం ముందుగానే రావాలి, ఏమైనా పెద్దోళ్లతో పనాయె. . .

స. ఇ : ఏమన్నావ్ ?

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## పాఠకులకు ఒక కొత్త శీర్షిక

# 'మన తెలుగు తల్లి'

తెలుగు దేశంలో అనేకమైన దివ్యక్షేత్రాలు, ఔన్నత్యాన్ని బోధించే పర్వతశ్రేణులు, ఉత్సాహాన్ని ప్రదర్శించే నదీనదాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు. తెలుగుదేశం కళలకు కాణాచి. శిల్పాలకు పుట్టినిల్లు. వేదాంత పీఠాలకు, విజ్ఞాన కేంద్రాలకు ఆటపట్టు. అలాంటి మన తెలుగుతల్లిని గురించి మనం తెలుసుకొనవలసినది ఎంతైనా ఉన్నది. ఎంత తెలుసుకొన్నా తనివి తీరని దిది.

మన ఈ అనుంగు తెలుగు తల్లినిగురించి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రతివారం ఒక్కొక్క సచిత్ర వ్యాసం ప్రచురించ సంకల్పించాము.

ఈ శీర్షికకు 'మన తెలుగు తల్లి' అనే పేరు పెట్టాము.

మా యీ సంకల్పం సఫలం కావడం తెలుగువారి అందరి మీదను ఆధారపడి ఉన్నది. ఈ శీర్షిక తెలుగు వారందరిదీని. అందరి సహాయ సహకారాలు మాకు పుష్కలంగా లభించగలవన్న నమ్మకం మాకు ఉన్నది.

'మన తెలుగు తల్లి' చరిత్ర, సంస్కృతి, వికాసాల గురించిన వ్యాసాలు, వాటికి సంబంధించిన ఫోటోలు పంపమని అభ్యర్థిస్తున్నాము. వాటిని "ఎడిటర్, 'మన తెలుగు తల్లి' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు" చిరునామాకు పంపవలసి ఉంటుంది. ప్రచురణకు అంగీకరించే వాటన్నిటికి యథోచితమైన పారితోషికం ఇవ్వగలము.

—ఎడిటర్

యువ 1 : ఉన్నది అన్నాను.

స. ఇ : అంటావ్, అంటావ్, మాటలు కొంచెం జాగ్రత్తగా రానీ. . .

యువ 2 : అజాగ్రత్తగా యేంమాట్లాడాం?

స. ఇ : మాటలు ఘాటుగా వస్తున్నాయే ! ఏయ్ 420 వీళ్లిద్దర్నీ అరెస్ట్ చెయ్.

1 వ యువ : ఓ, తయార్. అరెస్ట్ చేస్తే ఆ కైర్లోనన్నా రెస్ట్ తీసుకుంటాం, ఉద్యోగం వేటలో ఊపిరే ఆడటం లేదు. . .

స. ఇ : నిరుద్యోగులా తండ్రీ ! ఇక్కడేం ఉద్యోగాలు లేవుగాని, మరోచోటుకు దయచేయండి.

[ప్రవేశం కలెక్టర్, మంత్రులతో. సబ్ ఇన్స్పెక్టర్, పోలీ

సులు అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేస్తారు.]

1 వ పోలీస్ : (స. ఇ. తో) పిళ్ళనేం చేయమంటారు సార్ ?

స. ఇ : నీవుండవోయ్ తర్వాత చూద్దాం.

కలె : అంతా సిద్ధంగా వుందా ? విలేఖరేడీ ? ఫోటోలు. . .

విలేఖరి : (ప్రవేశిస్తూ) రెడీ సార్, కెమెరా గూడా సిద్ధంగా వుంది.

1 వ బంట్రోతు : (విలేఖరిని సమీపించి) మా దొరగారి పక్కనుండగా నా బొమ్మ


యువతులు యువకులు

—:o:—

పెండ్లికాని యువతులు యువకులు వారి వివాహ సమస్య పరిష్కరించుకొనుటకు మాకు వ్రాయండి.

**MARRIAGE SETTLERS**

**TANUKU—W.G. (A.P.)**

నెర్వటాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

**8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75**

**ఇండియన్ మెడిసిన్ హౌస్,**

విజయవాడ-2.

మగవారి మనసులూ, ఊహాలు తెలుసుకొని మసలుకొంటే జీవితం స్వర్గం.... ఆనందం కావాలంటే.... స్త్రీ పురుషుల ఆవేశాలు, భావాలు— ఎదుర్కొనే ఉపాయాలూ తెలుసుకోవాలంటే....

'సంసారం సుఖంగా సాగాలంటే'

అనే పుస్తకం చదవండి. తెలుస్తుంది. చక్కని త్రివర్ణముఖచిత్రంతో ఎన్నో విషయాలు. ఏజంట్లు ప్రతికి 50 న.పై. లెక్కన ముందు పంపాలి. 1 రూ. పంపితే పోస్టుఖర్చు భరించి పంపుతాము.

శాఖా ప్రచురణలు

గోల్కొండఫోర్టు, హైద్రాబాద్-8 (ఏ.పి.)


# వనమహోత్సవం

తీయరూ !

విలే : అందుకేనా చలవమడతలు తొడుక్కొచ్చావ్. . .

1 వ బంట్రో : సెంటు కూడా పూసుకొచ్చాను సార్. ..

విలే : ఖారాఖిల్లీ కూడా నమిలి రాకపోయావ్...

కలె : గురవాయ్, మొక్కలు తెచ్చార్రా ?

2 వ బంట్లో : (1 వ బంట్రోతుతో) ఒరే సిపాయ్ నీకు సెప్పాగదంట్రా. . .

1 వ బం : డ్రయివరుగాడికి సెప్పాన్రా. . ఆ గాడిద తీసుకురాలేదు గామోలు. . .

2 వ బం : ఏడ్పొచ్చినట్టే వుంది యెదవ నాన్సీ, ఇప్పుడేంటి సేయటం ....

కలె : ఏమిట్రా ఆ గుసగుసలు ? మొక్కలు తీసుకురాలా ?

1, 2 బం : తప్పు జరిగింది సార్.

కలె : ఒప్పులెప్పుడు చేశారులే మీరు. ఇన్‌స్పెక్టర్‌కు చెప్పు తెప్పిస్తాడు. . .

స. ఇ : ఆ, ఆ, తెప్పిస్తాను సార్. కరణం గారూ. . .

కరణం : మా ఊళ్లో ఆముదం మొక్కలు తప్ప మరేమీ దొరకవండి. . .

కలె : ఏ అధ్వాన్నమో ఒకటి తెప్పించండయ్యా, టైమవుతూ వుంది.

నేపథ్యంలో పిల్లల గొంతులు :

జై భరతమాతకు జై.

జై భరతమాతకు జై. . .

కలె : మీ ఊళ్లో పిల్లలక్కూడా కరువొచ్చింటయ్యా, పట్టుమని పదిమంది కూడా లేరు.

1 వ యువ : ఈ ఊళ్లో పిల్లలకేం కరువు లేదండి. పప్పుబెల్లాల కొరతే ఎక్కువగా ఉంది. . .

కలె : అంటే. . .

2 వ యువ : చిన్నవాళ్లనుండి పెద్దవాళ్ల వరకూ లంచమిస్తేగాని పనులు జరగవండి. .

స. ఇ : సార్, వీళ్ళు . . .

కలె : బాధ్యతలేనివాళ్ళంతా అంతేలేవయ్యా.

[ప్రవేశం యూడో బంట్రోతు ఆదుర్దాగా]

3 వ బం : వచ్చేస్తున్నారండయ్యా, కారు కన్పించింది.

కలె : (గాభరాగా) అంతా సిద్ధంగా వుండండి, మంత్రిగారు రాగానే పిల్లల్ని ప్రార్థనగీతం పాడమనండి. ఇన్‌స్పెక్టర్, జనాన్ని అదుపులో వుంచండి.

స. ఇ: యస్. యస్సర్, ఏయ్ త్రి నైన్ ఒను వెళ్లి జనాన్ని కంట్రోల్ చేయ్.

1 వ పోలి : (సెల్యూట్ కొట్టి) ఇక్కడ జనమే లేరు సార్. . .

స. ఇ : షటప్, ఆ ఇద్దరు చాలరూ, ఒక్కొక్కరు ఒక్క లక్ష మంది పెట్టు. . ఓకంట కనిపెట్టివుండు.

1 వ పోలి : యస్సార్—

కలె : మొక్కను తెప్పించారా ?

కరణం : చిత్తం.

కలె : ఓ వెండి కూజాకూడా తెప్పించండి, బంగారందైతే మరీమంచిది. మంత్రిగారు మొక్కకు నీళ్లపోయాలిగా. . .

2 వ యువ : మా ఊళ్లో మట్టికూజాలు తప్పితే మరేం లేవండి.

స. ఇ : ఏం ఊరయ్యా మీది. . .

1 వ యువ : ఏదో పేరున్న ఊరు, మా ఊరు అంటారు.

స. ఇ : (గుడ్లురిమేస్తూ) ఊహు. . .

[ప్రవేశం మంత్రిగారి జవాను. అంతా ఆదుర్దాగా చూస్తారు]

మం. జ : (కలెక్టర్‌కు సలాం చేసి) అయ్యగోరు అర్జంట్ పనిమీద పక్కూరు కెళ్లారండి, ఆపేదో తమర్నే సేయమన్నారు. .

[అందరూ నిట్టూరుస్తారు. యువకులు ఇద్దరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని నవ్వుకుంటారు.]

కలె : చ్చ్, (జేబు రుమాలుతో ముఖం తుడుచుకుని) సరే, ఇహ కానివ్వండి. . .

[కలెక్టర్ గారు మొక్కను నాటి నీళ్లు పోస్తారు: విలేఖరి ఫొటో తీసుకుంటాడు. పిల్లలు జై కొట్టుతారు]

షావు : ఎంతో ఆశపడితే ఇలా అయ్యిందే ! నా పీశ పంచదార నట్టేట్లో కలిసింది. . .

సుబ్బయ్య : ఏంచేసినా లాభం తీయాలనేగదా నువ్వు ! అందుకే లాభంలేని సెట్టి వరదన పోతాడా అన్నారు.

1వ యువ : తప్పు తప్పు. . వరదన పోవటంకాదు. బురదలో పడతాడా అనాలి.

[ఇద్దరు యువకులు తప్ప అందరూ వెళ్ళిపోయారు.]

1 వ యువ : ఏమిటో యీ వనోత్సవాల వల్ల ప్రయోజనం ?

2 వ యువ : దేశం సౌభాగ్యవంతమవుతుంది.

1 వ యువ : ఆ, కన్పిస్తూనే వుంది మన భాగ్యం. ఆమొక్క అప్పుడే వాడిపోయింది.

2 వ యువ: ఇంకొంచెంసేపుంటే చచ్చేపోతుంది.

1 వ యువ : రక్షించావు, దీనికి నిత్యం

# ఉత్తరాలు

## (2 వ పేజీ తరువాయి)

విషయములో ప్రియ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక పాఠకులోకాన్ని తృప్తిపరచునని ఆశిస్తున్నాను.

—ఒక సోదరి (హనుమకొండ)

### గణపతి దీవన

13—9—61వ తేది సంచిక ముఖచిత్రము మహాగణపతితో రావటము నాకు ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ఎంతోనిండుగా ఉన్నట్లనిపించింది. ఇంతకూ ఇటువంటి దైవముల సహాయముల వలన "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికకు ఏ పరిస్థితులలోను ఇబ్బందులు వాటిల్లకుండా ఉండుగాక" అని మహాగణపతి దేవులవారు దీవించినట్లుంది.

—సకలా రాంబాబు (విశాఖపట్నం—1)

### బ్రహ్మచారికి భార్యా?

13—9—61వ తేదిన వెలువడిన ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక "అట్టమీదబొమ్మ" విఘ్నేశ్వరుని ఫోటో చూచుటకు మిక్కిలి ఆకర్షణీయముగా ఉన్నది. కాని విఘ్నేశ్వరుడు బ్రహ్మచారియని ఆర్యోక్తి. కాని ముఖచిత్రముపై నుండిన విఘ్నేశ్వరుని ప్రక్కన అతని భార్య ఉన్నట్లుగా చిత్రించినారు. మాకు ఆశ్చర్యముగా ఉన్నది. దాని సందేహమును తీర్పవలెనని మా కోరిక.

—ఎ. జానకీబాయి (శ్రీశైల ఆత్మకూరు)

### వ్రేళ్ళు అయిదా? ఆరా?

13—9—61వ తేదీ సంచికలో ముఖ్యంగా "మహాగణపతి" ముఖచిత్రం వన్నెంతో ఆకర్షించింది. సంచిక రాగానే వలగకుండా చిత్రాన్ని 'కట్'చేసుకున్నాను. అటువంటి చిత్రాన్ని చిత్రించిన కె. ఆనంద్‌గారు అభినందనీయులు. కానీ, ఆ చిత్రంలో ఆనంద్‌గారు ఒక చిన్నపొరపాటు చేశారు. మహాగణపతికి ఎడమ చేతులో మొదటి చెయ్యికి అయిదు వ్రేళ్ళ చిత్రించడానికి బదులు ఆరు వ్రేళ్ళ చిత్రించారు. అది చిత్రకారుని పొరబాటేనా?

—కొమ్ము వెంకటేశ్వరశాస్త్రి (విజయవాడ—3)

### ఇద్దరు భార్యలుకదా!

13—9—61వ తేదీ సంచిక ముఖచిత్రం కె. ఆనంద్‌గారు వేసిన 'మహాగణపతి' బొమ్మ వినాయకునకు ఇద్దరు భార్యలు వేయక ఒక్క భార్యయే వేసితిరి. అది ఆనంద్‌గారి పొరపాటా లేక అచ్చుపొరపాటా?

—కె. శ్రీరామమూర్తి (కాట్రావులపల్లి)

* * * *

విఘ్నేశ్వరుని విగ్రహము చాలా బాగుంది. కాని, ఆయన (విఘ్నేశ్వరుడు) ఒడిలో ఉండే స్త్రీ మూర్తి ఎవరు? విఘ్నేశ్వరునికి పెండ్లి కాలేదని అంటారు. కె. ఆనంద్‌గారి పొరపాటా, లేక...? మాసందేహము తీర్పమనికోరుచున్నాను.

షేక్ నజీర్ అహమ్మద్ (చెన్నూరు)

### శివపురాణంలో ప్రసక్తి

మీరు 13—9—61వ తేది ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో అట్టమీద బొమ్మ వినాయకుని ఎడమాంకపీఠముపై అతనిభార్య కూర్చుండినట్లు ముద్రించారు. ఒక్క శివపురాణంలో మాత్రమే "బుద్ధి—సిద్ధి" అను ఇరువురు భార్యలున్నట్లు తెలుస్తున్నది కాని మరి ఏ ఇతర పురాణంలోను వినాయకునకు అసలు వివాహమైనట్లే లేదు. మీరు శివపురాణము ప్రకారము ఇరువురు భార్యలను చిత్రించాలిగదా? కాని మీరలా చేయలేదు. శివపురాణము ప్రకారం ముద్రించక పోయినట్లయితే, ఆమె ఎవరో మీ (మా) ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక ద్వారా దయచేసి జవాబీయ కోరుచున్నాను.

—గుమ్మడి వెంకటేశ్వరరావు (గుంటూరు)

### ఆధారం లేకుండా పోయిందే, పాపం!

పై శీర్షికలో వెలువడిన కార్టూను (6—9—61వ తేది సంచిక)లో ద్రవిడ మున్నేట్ర కళగమును (డి. ఎమ్. కె.) సూచించుటకై శ్రీ రామస్వామి నాయకరుగారిని చిత్రించడం పొరపాటు! ఆయనపార్టీ ద్రవిడ కళగమని (డి. కె.), అది ద్రవిడ మున్నేట్ర కళగమునకు భిన్నమైనదని అందరికీ తెలిసిన విషయమే. ఇట్లు ఒకపార్టీనిపేర్కొంటూ వ్యంగ్య చిత్రీకరణంలో మరొక పార్టీని చిత్రించడం అసమంజసమని నా అభిప్రాయం. మీ కార్టూనుకే ఆధారం లేకుండా పోయిందే, పాపం!

—ఇం. ఏకాంబరం (కర్నూలు).

★ *పాఠకుడు సూచినది పొరపాటు. ఉద్దేశపూర్వకంగా జరిగినది మాత్రం కాదు.*

*—ఎడిటర్*

నీళ్ళుపోసే పని తప్పిందన్నమాట.

2 వ యువ : అందుకోసం ఓ ఉద్యోగిని నియమిస్తే బాగుణ్ను. . .

1 వ యువ : ఆ ఉద్యోగం నువ్వు కొట్టేద్దామనా! అదే అయితే మనదాకా రాదులే, వాళ్ల వాళ్ళే చాలామంది వున్నారు. పద పద యీ ఎండలో యెందుకు. . .

ఈ నాటికలోని పాత్రలు కేవలం కల్పితం; అటు చచ్చిపోయిన వాళ్ళకు, ఇటు బతికున్న వాళ్ళకు, ఇహ పుట్టబోయే వాళ్ళకు ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేవని మనవి. ★



పథికులు

చిత్రం—కేతినీడి భాస్కరరావు, (విజయనగరం)

### ఉన్నత ప్రమాణం

మీరు వారపత్రికా రంగములో ఒక సమున్నతమైన ప్రమాణము నందుకొన్నారని నేను పాఠక లోక పక్షమున సగర్వముగా చెప్పు